

పాఠశాల తనిఖీ

నవతెలంగాణ - హన్వాడ

మండల పరిధిలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాల కంకర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఎంఈఓ రాజు నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య ప్రమాణాలు పెంచాలని సూచించారు. మన ఊరి మనబడి పనులను స్థానికసర్పంచ్ ఎంపీటీసీలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇప్పటినుండే పదవ తరగతి విద్యార్థులకు బోధన విద్యా ప్రమాణాలు పెంచాలని సూచించారు. విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 బుధవారం 05 జూలై 2023

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ- హన్వాడ



మండలంలో బోనాల పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని ఇబ్రహీంబాద్, తిరు మలగిరి,నాయనపల్లి, పులిపోనిపల్లి గ్రామా లల్లో ఘనంగా బోనాల పండు గను నిర్వహించారు. పోతురాజుల వేషాలతో ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ నీరటి వసంత శ్రీనివాస్, ఎంపీటీసీ లక్ష్మి అంజలి రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కాకతీయుల గుర్తులు..సప్తసముద్రాలు

- నాటి గొలుసు చెరువుల ఆదర్శమే
- నేటి మిషన్‌కాకతీయ పథకం
- మిషన్ బీగీరథ ద్వారా పునరుద్ధరణ
- నేటికీ సాగు చెరువులు కుంటల ద్వారానే
- కొనసాగుతున్న కబ్జాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



రాజుల కాలంలో నిర్మించిన సప్తసముద్రాలలో రంగ సముద్రం, రాయసముద్రం, కృష్ణ సముద్రం వీర సముద్రం, గోపాల సముద్రం మహాబూపాల సముద్రం, శంకరమ్మ సముద్రాలున్నాయి. పాలమూరు వంటి వర్షపు నీటి ఆధారంగా సాగయ్యే వ్యవసాయినికి ఈ చెరువులు ఉపయోగపడ్డాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత చిన్న పెద్ద చెరువులను పునరుద్ధరణ చేశారు. సప్తసముద్రాలను సైతం మరమతులు చేయించారు. కొత్తకోట మండలం కానాయిపల్లి సమీపంలో రాణి శంకరమ్మ ర్మించిన శంకరమ్మ సముద్రంను నిర్మించారు. తాజాగా దీనికి కృష్ణనీటిని కలపారు. కృష్ణ సముద్రానికి పెబ్బేరు మండలం



శ్రీరంగసముద్రానికి నీళ్లు వచ్చాయి.కొత్తకోట మండలం రాయని పేట వద్ద వనపర్తి సంస్థానాదీశులు నిర్మించిన రాయ సముద్రాన్ని నింపారు.వనపర్తి రాజు రాజా రామేశ్వరరావు వంశీయులు నిర్మించిన మహబూపాల సముద్రం చెరువును పెబ్బేరు మండలం వీర సముద్రం చెరువును పెద్దమందడి మండలం మహబూపాల సముద్రం చెరువును 45 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

గొలుసు కట్టు చెరువులే సాగుకు ఆధారం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగుకు ఆధారం గొలుసు కట్టు చెరువులే. పెద్ద చిన్ని చెరువులు కలిపి 6675 చెరువులు ఉన్నాయి. వీటి పరిధిలో తరి లక్ష ఎకరాలు, మెట్ట అయితే రెండు లక్షల ఎకరాలు సాగు అవుతోంది. నాగర్ కర్నూల్ పరిధలో నాగ సముద్రం, కేసరి సముద్రం, వడ ్డెమాన్,పాలెం వంటి చెరువులు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో చెరువులన్నీ ధ్వంసం అయ్యాయి. దీంతో రెండు దపాలుగా చెరువులను మరమత్తులు చేశారు. మొదటి రెండు ఫేజ్‌లుగా 2500 చెరువులను మరమతు చేయాల్సి ఉండగా 2100 చెరువులను మాత్రమే పూర్తి చేశారు. చెరువుల వల్లనే

> తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదలుపెట్టిన అతి ముఖ్యమైన పథకాలలో మిషన్‌కాకతీయ ఒకటి. 18వశతాబ్ధిలోనే సంస్థానాదీశులకాలంలో ముందుచూపుతో వనపర్తి ప్రాంతంలో సప్తసముద్రాల పేరుతో చెరువులను నిర్మించారు. ఇవి నేడు కాలానుగుణంగా రిజర్వాయర్లుగా మార్చినారు. నాటి రాజులను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని మొదలు పెట్టారు. దీని ద్వారా చెరువులు, కుంటలను పునరుద్ధరణ చేశారు.

వేరుశనగ, కంది, మొక్కజొన్న పంటలు సాగవుతాయి. వర్షాకాలంలో వరదలొస్తే... ఎక్కువ నీరు నిలిచే విధంగా చెరువుల స్థాయి పెంచాలని రైతు సంఘాలు కోరుతున్నారు.

భూగర్భ జలాలను కాపాడాలి

జిల్లాలో కొన్ని చెరువులు నిరుపయోగంగా ఉన్నాయి. వీటికి ఫీడర్ చానల్ ఏర్పాటు చేసి కాల్వలు పూర్తి చేయాలి. తూములు, అలుగులు ఏర్పాటు చేయాలి. నారాయణపేట, అచ్చంపేటల వంటి ఎత్తు ప్రదేశాలల్లో చెరువులు నిర్మించి సాగు, తాగునీటి కొరత లేకుండా చూడాలి.

శ్రీనివాసులు,
రైతుసంఘం జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

ఊరుకు చెరువే ఆదెరువు

మా గ్రామం సమీపాన చెరువు ఉంటే చాలు మాకు కల్గే సంతోషం చెప్పరానిది. పువులకు నీళ్ల కొరత ఉండదు. కూరకు చేపల సమస్య రాదు. ముఖ్యంగా మా బోరు బావుల నీళ్ల నుంచి నీళ్లు రావాలంటే చెరువులు ఉండాలి.

తాళ్ల జంగయ్య పాలెం, నాగర్‌కర్నూల్ జిల్లా

వార్ మెమోరియల్ కళాఖండాలను శిల్పారామంలో తీర్చిదిద్దుతాం

- మంత్రి శ్రీనివాస్ గౌడ్





నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఆసియాలోనే ప్రఖ్యాతిగాంచిన దక్షిణ కొరియాలోని వార్ మెమోరియల్ ఆఫ్ కొరియాలో ఉన్న సైనిక కళాఖండాలను పోలిన విధంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలోనూ పలు సైనిక కళాఖండాలను తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న మంత్రి మంగళవారం ఆ దేశ రాజధాని సియోల్ లో ఉన్న వార్ మెమోరియల్ ఆఫ్ కొరియాను సందర్శించారు. 1950 యుద్ధ సమయంలో దక్షిణ కొరియాను రక్షించడంలో భారతదేశం చేసిన సహకారాన్ని గుర్తుచేసుకుంటూ ఆ దేశం ఏర్పాటు చేసిన స్మారక స్థూపాన్ని కూడా మంత్రి సందర్శించారు. 1994లో ప్రారంభించిన సైనిక మ్యూజియం ఆసియాలోనే అతిపెద్ద మ్యూజియం అని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ట్యాంకులు, యుద్ధనౌకలు మరియు ఆపరేషన్‌లో ఉపయోగించిన నిజమైన -52 బాంబర్‌లతో సహా అనేక రకాల అరుదైన సైనిక కళాఖండాలను తాము తిలకించినట్లు వెల్లడించారు.ఎంతో ఆకట్టుకునేలా ఉన్న ఈ సైనిక మ్యూజి యంలో ఉన్న పలు కళాఖండాలను పోలిన వాటిని మహబూబ్ నగర్ శిల్పా రామంలో ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి వినోద్ కుమార్, పర్యాటకశాఖ ఎం.డి మనోహర్, కరీంనగర్ కలెక్టర్ కర్ణన్ తదితరులు ఉన్నారు.

సీడీపీఓ రోజాను వెంటనే సస్పెండ్ చేయాలి

- అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అంగన్వాడీ కార్యకర్తలను టీచర్లను వేధింపులకు గురి చేస్తున్న సీడీపీఓ రోజాను వెంటనే సస్పెండ్ చేయాలి అంగన్వాడీ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి డిమాండ్ చేశారు. మద్దూర్ తహసీల్దార్ ఆఫీస్ ముందు రిలే దీక్షలను అంగన్వాడీ రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను చీటికిమాటికి చిన్న చిన్న తప్పులను చూపిస్తూ అకారణంగా భయభ్రాంతులకు గురి చేస్తూ వేధిస్తూ మెమోలు ఇస్తూ రిమూవ్ చేయడం సరైనది కాదన్నారు. ఒకపక్క అంగన్వాడీలు కనీస వేతనం అమలు చేయాలని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతుంటే అవేమీ పట్టించుకోకుండా ఆన్‌లైన్ చేయలేదని, గ్రోతులు తీయలేదని వాష్ రూమ్ కి వెళుతున్న కూడా ఇవేమీ పట్టించుకోకుండా డైరెక్ట్ గా మెమొలిస్తూ రిమూవల్ చేస్తున్నది. దాదాపు ఈ ప్రాజెక్టు పరిధిలో ఈమె వచ్చిన మూడు నెలల వ్యవధిలో 100 మెమోలు ఇవ్వడం జరిగిందని అలాగే 4 గురిని రిమూవ్ కూడా చేయడం జరిగిందన్నారు అందుకోసం ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎవరూ పట్టించుకోనందున ఈ పోరాటాన్ని చేయవలసి వచ్చిందన్నారు. ఈ జిల్లా అధికారులు వెంటనే స్పందించి సిడిపిఓ ను సస్పెండ్ చేయాలన్నారు. ఇచ్చిన మెమోలను వాపస్ తీసుకోవాలని రిమూవ్ చేసిన వాళ్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి , రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జోషి, అంగన్వాడీ టీచర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ ,పుష్ప ,వరలక్ష్మి ,నాగజ్యోతి, సంతోష ,అనురాధ ,జ్యోతి, బాలమణి , అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

స్కూల్ స్లీపర్ల సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని స్కూల్ స్వీపర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. 9వ రోజు టీటీడీ కల్యాణ మండపం ముందు రిలే నిరాహార దీక్షలు కొనసాగినాయి. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఘటన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని జిల్లా మంత్రి సమస్య పరిష్కారం కోసం ఏమాత్రం చదవచడం లేదని వారు విమర్శించారు. 1623 కొంతమందికి 4000 రూపాయలు కొంతమందికి ఇస్తూ సూపర్ ఐక్యతను దెబ్బ తినే విధంగా చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వం దిగివచ్చి స్కూల్ స్వీపర్లకి కనీస వేతనం 27 వేల రూపాయలు ఇచ్చేవరకు దశల వారి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. స్కూల్లో పాఠం పేరు చెప్పి పూర్తి సమయం పని చేయించుకుంటున్నారని ఆయన అన్నారు. సమాన వేత సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచించినలను అమలు చేయకుండా, సూపర్ లు అన్ని మనోవేదన గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని స్కూలు స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు బాల గౌడ్, వెంకట ,జయమ్మ, బచ్చన్న, ఎల్లన్న, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

జానపద కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా కొలుమూరి పర్వతాలు

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పోలుమూరి పర్వతాలను, మహిళా విభాగం నుంచి జిల్లా అధ్యక్షురాలుగా జోగు జ్యోతిని ఏకగ్రీవంగా ఎన్నుకొని వారికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలంగాణ దండోరా, తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మీసాల రామన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాదాల స్వాతి కార్యదర్శిగా జాలాల సరితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. సందర్భంగా నూతన జానపద కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొలుమూరి పర్వతాలు,సింగర్ జ్యోతి మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచిన. నాకు జిల్లా బాధ్యతలుఅప్పగించినరామన్నకుహృదయపూర్వక ధన్యవాదాలు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు మాదిగ. తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి మాదిగ. తెలంగాణ దండోరా రాష్ట్ర అధ్యక్షురాలు ఈదునూరి నాగమణి మాదిగ. తెలంగాణ దండోరా రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి మీసాల రుద్రమదేవి మాదిగ. తెలంగాణ దండోరా విద్యార్థి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్ మాదిగ. తెలంగాణ దండోరా యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ. గడ్డం యాదగిరి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

- పరిగి మాజీ ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ - మహమ్మదాబాద్



ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని పరిగి మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలో మంగంపేట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం రూ. 50వేల విరాళం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఎమ్ నారాయణ, స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపిటిసి గోపాల్ నాయక్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మంగంపేటలో బొడ్రాయి ప్రతిష్టాపన

నవతెలంగాణ - మహమ్మదాబాద్



ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి లు అన్నారు. మండల పరిధిలోని మంగళవారం మంగంపేట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి రూ. 50 వేల, డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి రూ. 50వేల విరాళం అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,గండీడ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యానాయక్, మహమ్మదాబాద్‌బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, నాయకులు, స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ గోపాల్, నాయకులు రాజ్‌కుమార్ రెడ్డి,ఎజాజ్,కిష్టయ్య,రమేష్ గౌడ్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి బర్హానే బాద్‌షా దర్గా ఉర్సు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కేంద్రం ఎర్రకుంట సమీపంలోని బాదెషా బౌలి దగ్గర గల హజ్రత్ బర్హానే బాదెషా రహమతుల్లా అలై దర్గా 253వ ఉర్సు ఉత్సవాలు ఈనెల 13 నుంచి ప్రారంభం కానున్నాయని దర్గా ముతవల్లి డాక్టర్ గయాజ్ పాషా ఖాద్రీ హకం షర్పీ తెలిపారు. ఉర్సు ఉత్సవాల పోస్టర్లను మంగళవారం దర్గా ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13న రాత్రి 9 గంటలకు దర్గాలో గుస్లెషరీఫ్ (జలాభిషేకం) అనంతరం ఫైజానే అవులియా ధార్మిక సదస్సు (సెమినార్) ఉంటుందని, పలువురు మతపెద్దలు పాల్గొని ధార్మిక సందేశాలు ఇస్తారని తెలిపారు. దర్గా ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన గంథోత్సవాన్ని ఈనెల 14న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు గంథోత్సవ ఊరేగింపు మక్కా మజీద్ నుంచి ప్రారంభమై క్లాక్టవర్, పాన్ చౌరస్తా, లైబ్రరీ మీదుగా దర్గా వరకు చేరుకుంటుందని, అనంతరం దర్గాలో పూలు, చాదర్లు సమర్పించి ప్రత్యేక ఫాతేహాలు అందజేస్తామని, అదే రోజు రాత్రి 10 గంటలకు ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందన్నారు. 15న జష్నే చిరాగా (దీపారాధన) వేడుకలతోపాటు కుల్ హింద్ ముషాయిరా (కవి సమ్మేళనం) కార్యక్రమం, 16వ తేదీన ఉదయం 9 గంటలకు పాతేహా-ఖత్మే ఖురాన్ తో దర్గా ఉర్సు వేడుకలు ముగుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో వారిస్ పాషా, సమద్ షర్పీ, ఇబ్రాహీం షర్పీ, మౌలానా మొహ సిన్ పాష ఖాద్రీ, సాదుల్లా,ఎంఎ.జకీ, జహంగీర్ పాషాఖాద్రీ, ఇక్రాం, ఖుద్దూస్, షఫీ పాల్గొన్నారు.

నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం:ఎస్పీ



మహబూబ్ నగర్ : జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిదు దామని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. మంగళవారం కోర్టు లైసెన్ ఆఫీసర్స్ , కోడ్ డ్యూటీ ఆఫీసర్ల ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు పోలీసు సిబ్బంది శ్రమించాలన్నారు.న్యాయ శాఖా వారి సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు పాటిస్తూ శిక్షల శాతం పెంచాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడుటకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు కృషి చేయాలని, కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని, నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకూడదని అన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కోర్ట్ క్యాలెండర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని మరియు కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలన్నారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ.ఎస్.పిలు శ్రీ వెంకట రమణ రెడ్డి, మధు, ఇన్స్పెక్టర్స్ కిషన్ నాయక్, బషీర్, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్, కోర్టు కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాన్ని పూర్తిచేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



గ్రామపంచాయతీ భవనాల నిర్మాణంలో భాగంగా జిల్లాలో మంజూరైన గ్రామ పంచాయతీ భవనాలను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇదివరకే స్థలాలను అప్పగించినందున భవనాల నిర్మాణంపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీడీవోలను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఇంజనీరింగ్ అధి .కారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వ హించారు. తెలంగాణకు హరితహారం కార్యక్ర మంలో భాగంగా వర్షాలు ప్రారం భమైనందున 15 రోజుల్లో గుంతల తవ్వకాన్నీ పూర్తి చేసి నెలాఖరు నాటికి మొక్కలు నాటడాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా గ్రామాల వారిగా ఎలాంటి మొక్కలు నాటుతున్నారు? అదేవిధంగా మొక్కలు నాటేందుకు గుర్తించిన స్థలాల వంటి వాటితో పూర్తి కార్యాచరణ ప్రణాళికను సమర్పించాల్సిందిగా ఆదేశించారు.అంతేకాక నీటిపారుదల శాఖ ద్వారా సంపద వనాల పెంపుకై చెరువు, రిజర్వాయర్ల గట్లపై మొక్కలు నాటడం, కెనాల్స్ పై మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని వీటికి గుంతల తవ్వకాన్ని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్టిమేషన్ జనరేషన్ పై సైతం దృష్టి సాధించాల్సిందిగా చెప్పారు. గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం పై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ మంజూరైన అన్ని గ్రామ పంచాయతీ భవనాలు పురోగతిలోకి తీసుకు రావాలని, ఇంకా పనులు మొదలు పెట్టని చోట తక్షణమే మార్కింగ్ ఇచ్చి పనులు ప్రారం భించాల్సిందిగా ఆదేశించారు. ఎక్కడైనా స్థలం లేని చోట అటవీ భూములు తీసుకున్నట్లయితే వాటికి సంబంధించి ప్రతిపాదన పంపించాలని చెప్పారు. తప్పనిసరిగా ప్రతి గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ భవనం ఉండి తీరాలని అన్నారు. స్థానిక సర్పంచుల సమన్వయంతో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం పూర్తికి చొరవ తీసుకోవాలని ఎం పి డి ఓ ల ను ఆదేశించారు. వైకుంఠధామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నీరు, విద్యుత్ సౌకర్యం, రహదారి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాలను కల్పించాలని ,ఇప్పటివరకు మొత్తం 439 వైకుంఠధామాల నిర్మాణానికి గాను దాదాపుగా అన్ని పూర్తికాగా, చిన్న చిన్న పనులు మాత్రం మిగిలిపోయాయిలని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి ఆ సౌకర్యాలను కల్పించాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో అనర్హులు జాబితాలో రాకూడదని, అదేవిధంగా అర్హులు జాబితాలో నుండి తొలగింపబడకూడదని స్పష్టం చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతా రామారావు, జిల్లా పంచా యతీ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ యాదయ్య, జెడ్పి సీఈవో జ్యోతి, పంచాయతీరాజ్ ఎస్ ఈ శివకుమార్,ఈ ఈ నరేందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఈ ఈ పుల్లారెడ్డి, ఇతర అధికారులు, తదితరులు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

- జిల్లా కలెక్టర్ జి.రవినాయక్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణలో భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని సంకల్పించి తొలి అమరుడు గా దొడ్డి కొమురయ్య చరిత్ర లోకి ఎక్కారని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి మంగళవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాసలులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని, వరంగల్ జిల్లాలో మామూలు సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహెూన్నత ఉద్యమానికి ఆద్యుడయ్యాడని అన్నారు .తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను విడిచిపెట్టి ఆయన ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, జెడ్పి సీఈఓ జ్యోతి ,డిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు వెంకటేశ్వర్లు,సత్యనారాయణ మూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య పోరాట వారసత్వ న్ని కొనసాగిద్దాం

- తెలంగాణ ప్రజాసంఘాల పోరాటవేదిక

నవతెలంగాణ- మహబూబ్ నగర్

దొడ్డి కొమరయ్య పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వినర్ కిల్లే గోపాల్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు అన్నారు మంగళవారం సిఐటీయు జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమరయ్య 77 వర్ధనతి నిరవహించారు అనంతరం వారు మాట్లాడుతూ విరతెలంగాణ సాయుద పోరాటం భూమికోసం బుక్తి కోసం వెట్టిచకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో దొడ్డి కొమరయ్య తొలి అమరుడని అన్నారు నీ కాల్మొక్త బాంచంద్ అన్నవారు బందుకులు చేతబట్టి నైజాం పాలకుల పైన సంస్థానాల దొరల గాడిలా పైన దేశముఖ్ గుండాలను తరిమికొట్టరాని అన్న వెట్టిచాకిరికి వ్యతిరేకంగాఊరేగిన పోరాటంలో దొడ్డి కొమురయ్య మొదటి అమరుడయ్యారని అన్నారు.దొడ్డి కొమరయ్య ప్రాణ త్యాగం గ్రామ గ్రామానికి విస్తరించి వెట్టిచాకిరి నుండి విముక్తి లభించిందన్నారు. 3000 గ్రామాలల్లో 10 లక్షల ఎకరాల భూమిని పేదలు పంచుకున్నారు.ఆ పోరాట దెబ్బతో భూస్వాములు అందరూ గ్రామాలు వదిలిపట్టణాలకు పారిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మీసాల కురుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరద గాలన్న , సీఐటీయూ పట్టణ నాయకులు రాజ్ కుమార్ ,డివైఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



జులై 6 నుంచి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె



మహబూబ్‌నగర్:గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జూలై 6వ తేదీ నుండి నిరావధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు చేసిన నాయకులు ప్రకటించారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జేఏసీ జాయి ంట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బంది ఐక్య కూటమి ఏర్పడి జూలై 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేయాలని గ్రామపంచాయతీ సిబ్బంది జేఏసీ నిర్ణయించిందని జేఏసీ జిల్లా చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి ,జేఏసీ కార్యదర్శి సాంబశివుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్ ,ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు వెంకటేష్, జీపీ నాయకులు వెంకట్‌రాములు వెల్లడించారు.

బాలానగర్ : రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు ఈనెల ఆరవ తేదీ నుండి సమ్మెలో దిగుతున్నట్లు సమ్మె నోటీసులను గత నెల అధికా రులకు అందజేసినట్లు చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల మల్టీపర్బ్ విధానం రద్దు చేయాలన్నారు.



ఈ నెల6 నుంచి జరుగుతున్న సమ్మె ను జయప్రదం చేయాలని బాలానగర్ మండలం లో బాలానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమ్మెపోస్టర్ లు విడుదల చేశారు. గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ కూడా మా సమ్మె కు మద్దతు తెలపాలని తెలిపారు

పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి

• జిల్లా సహాయ కార్యదర్శి గద్వాల సాయి లీల



ఆత్మకూరు : మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో మంగళ వారం ఐద్వా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గద్వాల సాయి లీల ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి, సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో టెంట్లు, మెడికల్ కిట్లు, వాటర్ సప్లై తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా కూలి డబ్బులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.272 రూపాయలకు గాను 70 రూపాయలు మాత్రమే వస్తుందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ప్రతి సంవత్సరం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిరంజీవి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి : కలెక్టర్

వనపర్తి : విద్యార్థులకు పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని అప్పుడే విద్యార్థులు తరగతి పట్ల ఆసక్తి కనబరుస్తారని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం ఘనపూర్ మండలంలోని గిరిజన సంక్షేమ పాఠశాల, వనపర్తి పట్టణంలోని బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన భావి జీవితం పట్ల ఉన్నతమైన కలలు కనాలని, కలలను సాకారం చేసుకునేందుకు ఇష్టపడి చదవాలని సూచించారు. ఉపాధ్యాయులు సైతం ఉపకరణ సామాగ్రిని ఉపయోగించి విద్యార్థులకు బోధించాలని, విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని సూచించారు. ఘనపురం గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యార్థుల తో పాఠాలు చదివించారు. మన ఊరు మనబడి పనులను పర్యవేక్షించారు.కలెక్టర్ వెంబడి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేటి తరానికి దొడ్డి కొమరయ్య ఆదర్శం

• జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి

నేటితరం విద్యార్థులు, యువకులు తెలంగాణ పోరాట యోధులను స్మరించుకుని వారి త్యాగాలను స్ఫూర్తి వంతంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ ఆర్. లోక్‌నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య వర్థంతి కార్యక్రమానికి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం అనే నినాదం తో నిజాం నిరంకుశత్వం పాలనకు వ్యతిరేకంగా పోరాడి 1946 జూలై, 4వ తేదీన తూటాలకు బలైన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని గుర్తు చేశారు. తెలంగాణ మహనీయుల జీవితాలను స్మరించుకుని వారి త్యాగాలను నేటి తరం యువత గుర్తు పెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలు, వర్ధంతిని అధికారికంగా చేపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య త్యాగాలు చిరస్మరణీయమని వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడతూ మహనీయులు ఎవరూ ఒక జాతికో, కులానికో పరిమితం కాదని, సమ సమాజం కోసం పాటు పడిన ప్రతి మహనీయుడు సమాజానికి చెందిన వారన్నారు. దొడ్డి కొమురయ్య పటేల్ పట్వారీ, జమీందారీలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. తమ భూమి తమకే చెందాలని అందులో పండించిన పంటకు తామే హక్కుదారులమని



పోరాడుతూ తన ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వారిని స్ఫూర్తి గా తీసుకొని చాకలి అయిలమ్మ లాంటి వారు సాయుధ పోరాటానికి సిద్ధం అయ్యారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వారి త్యాగాలను నేటితరం విద్యార్థులు, యువకులు స్మరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల వర్ధింతిలు, జయంతిల నిర్వహిస్తుందన్నారు. అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకోసం కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ గొర్ల కాపరల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ బీసీ సంఘాల నాయకులు, కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి, సిపిఓ వెంకటరమణ, డి ఆర్ డి ఓ నర్సింహులు, డి ఎస్ సి డి ఓ నుషిత, ఎస్సీ కార్పొరేషన్ ఇడి మల్లికార్జున్, మత్స్యశాఖ అధికారి రెహమాన్ జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కొమరయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలి : రైతు సంఘం జిల్లా కార్యదర్శి

సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి అన్నారు. మంగళవారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి ఆధ్వర్యంలో వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య రైతులకు ఎన్నో విధాలుగా సేవలందించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మొదటి అమరుడు కొమరయ్య అని చెప్పారు. 1946 జూలై 4న కడివెండి గ్రామం లో జరిగిన ఆనాటి దమనకాండ తెలంగాణ ప్రజల జీవితాన్ని మార్చి వేసిందన్నారు. జాగిర్దారి, జమీందారుల పెత్తనంతో నలిగి చావడం కంటే ప్రాణాలు బలిదానం చేసైనా తమ జీవితాలను మార్చుకోవాలన్న దృఢ నిశ్చయంతో కదం తొక్కుతూ ముందుకు సాగారని చెప్పారు. భూమి కోసం, భుక్తి కోసం, పెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాడు వీర తెలంగాణ పోరాటంలో 4000 మంది త్యాగధనులు ప్రాణాలు ఇచ్చారన్నారు. వారు చేసిన పోరాటాలే నేటి రైతులకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఆ పోరాటాల స్ఫూర్తితోనే నేడు రైతులు తమ సమస్యలపై ఉద్యమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆనాడు జమీందారులు రైతులను తీవ్ర ఇబ్బందులకు చేశారన్నారు. కానీ నేడు ఎమ్మెల్యేలు, ఎంపీలు కొందరు రాజకీయ నాయకులు ఈ మధ్యకాలంలో రైతులకు నష్టం కలిగించే వ్యవసాయ చట్టాలను కేంద్రం తీసుకురావడానికి ప్రయత్నం



చేసిందని దుయ్యబట్టారు. నాటి చట్టాలను స్ఫూర్తిగా తీసుకొని నేడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై తిరగబడి రైతులకు నష్టం కలిగించే వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకునే వరకు పోరాటం చేసి సాధించుకున్న ఘనత రైతులకు దక్కిందన్నారు. దేశంలో రైతులు వ్యవసాయం చేసినంత కాలం కొమురయ్య ఆశయాలకు కొనసాగుతూనే ఉంటాయన్నారు. దొడ్డు కొమురయ్యకు ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో రైతులు శ్రీనివాసులు,నారాయణ, చంద్రయ్య, రాములు,వెంకటయ్య, నరసింహ పాల్గొన్నారు.

తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య :ప్రజావాగ్గేయకారుడు

భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం.. వీరమరణం పొందిన కడవెండి వీర పుత్రుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ అన్నారు. మంగళవారం టీజేఏసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుట్ల రామచంద్రారెడ్డి , రావి నారాయణరెడ్డి , బద్దం ఎల్లారెడ్డి , మగ్దూం మొహియుద్దీన్, షోయబుల్లాఖాన్ , చాకలి ఐలమ్మ సాగించిన ఉద్యమాల స్ఫూర్తితో వరంగల్ జిల్లా కడవెండి గ్రామంలో గొర్రెల పెంపకం దారుల కుటుంబంలో జన్మించిన దొడ్డి కొమరయ్య విసునూర్ దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి,అతని తల్లి జానకమ్మ దొరసాని చేస్తున్న అరాచకాలను ఎండగట్టేందుకు కంకణం కట్టుకున్న పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య గుర్తు చేశారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ వద్దకు అల్లూరి సీతారామరాజును హాజరు పరిచారన్నారు. బందీగా ఉన్న రామరాజును బ్రిటిష్ అధికారి రూథర్ ఫర్డ్ నిర్దాక్షిణ్యంగా కాల్చిచంపాడన్నారు. 27ఏళ్లలోనే అల్లూరి సీతారామరాజు అమరవీరుడయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో కవిపండితుడు బూరోజు గిరిరాజచారి, కవి శ్రేష్ఠుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగవుల వెంకటస్వామి, రజక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు బండలయ్య, వనపర్తి బార్ అసోసియేషన్ సభ్యులు ఉత్తరయ్య, కవి గాయకుడు విభూది ఈశ్వర్, గౌడ సంఘం జిల్లా నాయకుడు నిదర్శన్ గౌడ్, ఆర్టీసీ జేఏసీ నాయకుడు సూర్యనారాయణ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పరమేశ్వర చారి గంగాధర్ చారి, సత్యంచారి , మురళీధర్ చారి, వెంకటయ్యచారి ,లక్ష్మణాచారి పాల్గొన్నారు.



నీటిని పొదుపుగా వాడాలి : జెడ్పీ చైర్మన్



ఆత్మకూరు : నీటిని పొదుపుగా వాడాలని జెడ్పీ చైర్మన్ లోఖ్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సూచించారు. మంగళవారం అమరచింత మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత వర్షాలు అనుకూలించకపోవడంతో నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. గ్రామాలలో బోర్లు వేసుకోవాలని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మాలతి, ఉపాధ్యక్షులు బాల్ రే, జెడ్పిటిసి సరోజ వెంకటయ్య, ఎస్.ఏ.రాజు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపు పండ్లతోటల పెంపకంపై శిక్షణ

ఆత్మకూర్ : మదనాపురం మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం నుంచి ఐదురోజుల పాటు మామిడి, తదితర పండ్లతోటల్లో కత్తిరింపులు, యాజమాన్యం అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉద్యాన నిపుణులు కే. సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అంశంపై ఐదు రోజుల నైపుణ్యం అభివృద్ధి శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పండ్ల తోటల సాగు ,యాజమాన్యం , అంతర పంటల సాగు, పండ్లతోటలు నాటుకునే విధానం, చీడపీడల యాజమాన్యంలో మెలుకువలు తదితర విషయాలపై వివరించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం రోజు విడిచి రోజు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉచిత భోజన వసతి, టీ, స్నాక్స్ కలదని ,శిక్షణలో పాల్గొనదలచిన రైతులు గ్రామీణ నిరుద్యోగ యువత గురువారం ఉదయం 10 గంటలకు కృషి విజ్ఞాన కేంద్రం మదనాపురం రావాలని కోరారు.

జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



కొత్తకోట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ కోరారు. మంగళవారం కొత్తకోట మండల కేంద్రంలో జీ పీ రాష్ట్ర వ్యాప్త సమ్మె వాల్ పోస్టర్లను విడుదల చేశారు.11వ పీఆర్‌సీలో నిర్వహించిన మినిమం బేసిక్ 19 లను వేతనంగా చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15600 పంపు ఆపరేటర్ల ఎలక్ట్రీషన్లు డ్రైవర్లు కారోబార్ బిల్ కలెక్టర్ లకు రూ.19500 చెల్లించాలన్నారు. ప్రమాదం జరిగి మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షలు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి అక్రమ తొలగింపులు ఆపాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎం నాగేష్, ఎస్ భాస్కర్, పీ. శ్యాంసుందర్, డీ. సహదేవుడు, ఎం. నిరంజన్, మన్యంకొండ,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ కిందపడి కోడి మృతి



రేవల్లి : కొత్త బండరాయిపాకుల గ్రామంలో వెనక ముందు చూడకుండా టిప్పర్ స్పీడు కొట్టడం వల్ల టైర్ల కింద నలిగిపోయిన కోడి తల పగిలి మృతి చెందింది. గమనించిన డ్రైవర్ అతివేగంగా స్పీడుతో దొరకకుండా దూసుకు వెళ్లాడు. అదే స్పీడ్‌తో వెళుతున్న బండికి ఎదురుగా ఏదైనా వాహనం వస్తే ఏంటి పరిస్థితి, ఈ చనిపోయిన కోడి స్థానంలో ఎవరైనా పిల్లలు ఉంటే ఏంటి పరిస్థితి అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నాగపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మీనారాయణ టిప్పర్ తగిలి మృతి చెందిన సంఘటన మరువకముందే డ్రైవర్లు ఎందుకు ఇలా స్పీడుగా వెళ్లి జంతువులు, ప్రజల ప్రాణాలను హరిస్తున్నారో అర్థం కావడంలేదని వాపోయారు. ఈ టిప్పర్లస్పీడు కారణంగా రోడ్డుమీదికి రావాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రావాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ టిప్పర్ డ్రైవర్లు స్పీడ్‌గా వెళ్తున్న వారికి ఫైన్ వేస్తే కాస్త స్పీడ్ తగ్గిస్తారని, వాహనాలను చెక్ చేసి సరైన డాక్యుమెంట్స్ లేకపోతే కేసునమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి అక్కడక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచొద్దు

• ఎస్పీ రక్షిత కే మూర్తి



వనపర్తి రూరల్ : ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచొద్దని ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు. మంగళవారం ఎస్పీ రక్షిత కె మూర్తి పాన్గల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిర్యాదుదారులతో మర్యాదగా ఉండాలని పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విధుల పట్ల అంకితభావం కలిగి ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని, ముందుగా చట్టాలను స్వయంగా మనం పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పోలీస్ స్టేషన్ లో ని వర్టికల్స్ నిర్వహణ హెచ్ ఆర్ ఎం ఎస్ ఆన్లైన్ వినియోగించే విధానంను టీఎస్ కాప్స్, సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ కేసుల వివరాలు నమోదు ఏ విధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు . పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషన్ ఆన్లైన్లో నమోదు చేయాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, పత్రాలు సక్రమంగా ఉండే విధంగా పరిశీలించాలని వాహనదారులు అతివేగంగా వాహనాలను నడపవద్దని ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవి ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో విద్యార్థికి తీవ్ర గాయాలు

• విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ధర్నా
• కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం
• బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



కొత్తకోట : పాఠశాల ప్రహరీకి అనుకోని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి 8వ తరగతి విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన కొత్తకోటలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ విషయంపై స్థానిక కాంగ్రెస్ నాయకులు విద్యార్థులతో కలిసి రోడ్ మీద బైఠాయించి ధర్నా నిర్వహించారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే ఎందుకు ప్రధాన కారణమని విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యధావిధిగా పాఠశాలకు వచ్చిన విద్యార్థి మోటివేషన్ ప్రేయర్ ఎగ్గొట్టేందు గోడ దూకే ప్రయత్నం చేయగా పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కు తగిలి ప్రమాదానికి గురయ్యాడని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న యుగేందర్ ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారన్నారు. పాఠశాలలో నూతన పాఠశాల భవనాలు నిర్మిస్తున్నారని ఆ భవనం పక్కన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినప్పటికీ



కాంట్రాక్టర్లు ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయకుండా పనులు చేయడంతో విద్యార్థి విద్యుత్ షాక్ గురైడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. కనీసం ట్రాన్స్‌ఫార్మర్‌కు రేకులు కూడా అడ్డం పెట్టకుండా పనులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రాణాలతో కాంట్రాక్టర్లు చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై, డబ్బులు దండుకోవడానికి నాసిరకం పనులతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో నిర్లక్ష్యం చూపిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీరున్నచోటే నాగరికతకు ఆధారం

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి : ఎక్కడ నీటి లభ్యత ఉంటుందో అక్కడే నాగరికత ఉంటుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గణపతి సముద్రం చెరువును రిజర్వాయరుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించగా అక్కడి స్థానిక ప్రజల అనుమానాలు, లాభాలు, నష్ట పరిహారం తదితర అంశాల పై అవగాన కల్పించేందుకు మంగళవారం కలెక్టర్ స్వయంగా వెళ్లి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల అనుమానాలను నివృత్తి చేస్తూ ఎక్కడైతే పుష్కలంగా నీరు ఉంటుందో అక్కడే మానవ మనుగడ ఉంటుందని పూర్వం ఎంతో దూర దృష్టితో చెరువులను ఏర్పాటు చేసి మానవ మనుగడకు నాగరికతకు పునాదులు వేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో రిజర్వాయర్లు, చెరువుల పునరుద్ధరణ చేపడుతుందని రైతులకు సాగునీరు, ప్రజలకు తాగు నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగానే గణప సముద్రం చెరువును పునరుద్ధరించి 0.46 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఇంతకు ముందు మీ చెరువు పైన ఉన్నవారు దాదాపు 534 ఎకరాలు సాగు అయ్యేదని ఇప్పుడు దీనిని రిజర్వాయర్ గా మార్చడం వల్ల దిగువన ఉన్న 5281 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా రైతులు రెండు లేక మూడు పంటలు సాగు చేసుకోవచ్చుని తెలియజేశారు. చెరువును రిజర్వాయర్ గా మార్చడంలో చెరువు పొడవు ఏమాత్రం మారని అదే రెండు కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. ఎత్తు మాత్రం కొంత పెంచడం జరుగుతుందని అదేవిధంగా రిజర్వాయర్ పైన ఈకోన నుంచి ఆకోనకు వెళ్లడానికి రోడ్డు మార్గము వేయడం జరుగుతుందన్నారు. తద్వారా దాదాపు 412 ఎకరాలు మాత్రమే మునిగే అవకాశం ఉందని కానీ 5000 పైచిలుకు ఎకరాలకు మేలు జరుగుతుందన్నారు. భూమి కోల్పోయిన రైతుకు బాధ ఎలాగు ఉంటుందని అదే సమయంలో వారికి సరైన నష్ట పరిహారం, తగిన లాభం కూర్చాలని ఆశించడంలో తప్పు లేదన్నారు. భూమి ఇచ్చిన రైతు దేవునితో సమానమని కొనియాడారు. జిల్లా రైతులు చాలా మంచివారని వారు తమతమ సమస్యను విజ్ఞతతో విధేయంగా వివరిస్తారని అందుకే వనపర్తి జిల్లా రైతుల పట్ల తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. రైతులు తమ సమస్యలతో తన కార్యాలయానికి ఎప్పుడైనా సరే వచ్చి కలవచ్చని, తాను ఎంత బిజీగా ఉన్నా రైతుల సమస్యలు ఆలకించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.గణపసముద్రం చెరువును రిజర్వాయర్ గా మార్చే క్రమంలో రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న, అనుమానాలు ఉన్న సంప్రదించాలని, అదేవిధంగా రైతుల సలహాలు సూచనలు సైతం ఖచ్చితంగా స్వీకరిస్తామని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మంత్రిపై ఆరోపణలు సరికాదు : టీఆర్ఎస్ నాయకులు



పెబ్బేరు : వ్యక్తిగత ప్రయోజనాల కోసం మంత్రి నిరంజన్ రెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదని టీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు పురపాలక కార్యాలయంలో నాయకులు ఎద్దుల సాయినాథ్ పెద్దింటి వెంకటేష్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత రెండు మూడు రోజులుగా పెబ్బేరు మండలంలో ఇసుక వ్యాపారలు, ఓ పత్రిక విలేఖరి గొడవపడ్డ విషయంలో ఇరువురి స్వప్రయోజనాల కోసమే గొడవపడ్డారని అందులో మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రమేయం ఉందని పలు పత్రికల్లో ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండించారు. అక్రమ ఇసుక రవాణా జరిగితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి.. లేక పత్రికల్లో కథనాలు రాయాలి, కానీ స్వప్రయోజనాల కోసమే ఇసుక వ్యాపారులతో విలేకరి గొడవపడ్డాడని ఆరోపించారు. సమాజంలో పత్రికా రంగానికి చాలా గౌరవం ఉందని దాన్ని దిగదర్చేలా కొందరు పనిచేస్తున్నారని ఆరోపించారు. దాడులు చేయడం సరైంది కాదని, దాడి చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. పత్రికా రంగం పట్ల మాకు చాలా గౌరవం ఉందన్నారు. ఇరువురి మధ్య గొడవలకు మంత్రిని బదనాం చేయడం సరైనది కాదన్నారు. మరోసారి ఇలా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు ప్రజల అవసరాలకు ఇసుక అవసరం ఉంటుందని, అది తరలించే వారు ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా రవాణా చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలా చేయని వారిపై అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు గిరి, మధు, మొగులయ్య, వీరస్వామి, సేకరాచారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో తీరిన నీటి ఎద్దడి



రేవల్లి : బండరాయి పాకుల ముంపు బాధితులు తాగడానికి, ఇండ్ల నిర్మాణాలు కోసం వాడుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో గ్రామస్తులు మిద్దె స్వామి, గోపాల్ వెంకటయ్య, నాగరాజు, తెల్లారి చంద్రయ్య, కలసి వారి సమస్యల కోసం వనపర్తి జిల్లా "అసెంబ్లీ" నాయకుడు పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో బండ రాయపకుల గ్రామస్తులు నీటి కోసం ఇబ్బందులు పడరాదని తలచి ఎంపీపీ తన సొంత డబ్బుతో లక్ష డెబ్బై వేలు పెట్టి గ్రామం మొత్తానికి వాటర్ అందేలా బోరు వేయించారు. దీంతో ముంపు బాధితుల దాహం తీర్చినందుకు మెగా రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా పరిధిలో పనిచేస్తున్నటువంటి అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ /ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు జాతీయ అవార్డు 2023- 24 ఎంపీక ప్రక్రియ జరుగుతున్నదని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డుల ప్రక్రియ తెలంగాణ హైదరాబాద్ రాష్ట్ర సంచాలకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జాతీయ అవార్డు ఎంపికకు పది సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకొని మీ వివరాలను ఆన్లైన్ నందు పొందపరచాలని ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ 15 7 2023 వెబ్సైట్ http:/nationalawardstoteachers.education.gov.in కు లాగిన్ కావాలని తెలిపారు. అలాగే వనపర్తి జిల్లాలోని విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు ఫిబ్రవరి 2023 పరీక్షల యొక్క మార్కుల మెమోలు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వనపర్తి నందు తీసుకోవాలని పేర్కొన్నారు.

గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలి : సీఐటీయూ

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో ఇండ్ల స్థలల కోసం గుడిసెలు వేసుకున్న పెదలందరికి ఇంటి స్థల పట్టాలు ఇవ్వాలని గుడిసెలు వేసుకున్న దగ్గర నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 22 ,27 లో గుడిసెలు వేసుకున్న పెదలందరికి అర్హులైనటువంటి వారికి పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అక్కడే జీవనం కొనసాగిస్తూ కరెంటు సౌకర్యం లేక నీటి సౌకర్యం లేక రాత్రిపూట తేళ్లు, జర్రులు కరుస్తున్నాయని పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే వారికి కరెంటు సౌకర్యం నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ హనుమంతుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ హనుమంతు, గోపాల్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు తరుణ్ కుమార్, లబ్దిదారులు గుండమ్మ, అరుణ, రాజు, శేషు, కురువమ్మ పద్మ, లక్ష్మి, రఫీ, రామకృష్ణ, రవణమ్మ, ప్రమీల, వెంకటరమణ, కురువమ్మ పాల్గొన్నారు.



అంబగిరి లో యూనివర్సిటీ విద్యార్థుల పర్యటన



నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని అంబగిరి గ్రామంలో మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల బృందం పీఎంఏవై పథకం యొక్క అమలు తీరు మరియు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామంలో చేపట్టిన పథకాల గురించి అధికారులు నాయకులను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల గ్రామస్థాయి అధికారులతో సమాచారం సేకరించడం జరిగింది. గత మూడు సంవత్సరాలలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబం ధించిన ఫోటోలు జియో ట్యాగ్ రూపంలో ఫోటోలు తీసుకొనడం జరుగు తుందని తెలిపారు. గ్రామస్థాయిలో విధులు నిర్వహించే అధికారులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సేకరించిన వివరాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదించబడునని శిక్షణ విద్యార్థులు తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ తిరుపతమ్మ,డిఎల్పిఓ వెంకటయ్య, ఏపిడి శ్రీనివాసులు , డి ఈ భాష నాయక్, ఎంపీ ఓ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి కల్పన,చిట్టమ్మ హెల్త్ అసిస్టెంట్ శ్రీశైలం ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

కందనూలు : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో పి.ఆర్.ఎల్. ఐ, మొదటి ఫేజ్, రెండవ ఫేజ్ , కల్వకుర్తి, మార్కండేయ రిజర్వాయర్, కాలువల భూసేకరణ సమస్యలు ఇతర సమస్యల పై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూలై చివరి వారం నాటికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పంపులు మోటార్లు ప్రారంభించి నీరు ఎత్తిపోయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశించునందున అందుకు అనుగుణంగా పనులు శరవేగంగా పూర్తి చేయాల్సి ఉందన్నారు. అందువల్ల పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించి రిజర్వాయర్లు, ప్రధాన కాలువ నిర్మాణానికి ప్యాకేజ్ 1 నుండి ప్యాకేజ్ 12 వరకు భూసేకరణ కు సంబంధించిన సమస్యలు ఏమున్నాయో చెప్పాలని సూచించారు. మొత్తం 11861.05 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 11770.29 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందన్నారు. కేవలం 90.15 ఎకరాలు సేకరించాల్సి ఉందని తెలిపారు. స్పందించిన కలెక్టర్ వెంటనే మ్యుటేషన్ పనులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ మోతీలాల్ ను సూచించారు. భూసేకరణ కు సంబంధించి ఏ సమస్య ఉన్న త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడైనా భూ సర్వే చేయాల్సి ఉంటే వాటిని సైతం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, కల్వకుర్తి ఆర్డీవో రాజేష్ కుమార్, ఎస్. ఈ-1 ఇరిగేషన్ విజయ్ భాస్కర్ రెడ్డి, ఎస్. ఈ -2 ఎ.ఎస్.ఎన్. రెడ్డి, ఇరిగేషన్ కార్యనిర్వహక ఇంజనీర్లు



పార్థ సారథి, సంజీవ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, ఆర్. రవీందర్, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్లు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఎన్నోవేటర్ కరపత్రాన్ని ఆవిష్కరణ

గ్రామ స్థాయిలో, వ్యవసాయ రంగంలో ఏదైనా ఒక నూతన ఆవిష్కరణ జరిగి ఉంటే వాటిని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ఇంటింటా ఎన్నోవేటర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇంటింటా ఇన్నోవెటర్ అనే కార్యక్రమానికి పంపించేందుకు 9100678543 అనే వాట్సప్ నెంబరు పంపించాలని సూచించారు. అన్ని ఆవిష్కరణలను హైదరాబాద్ లోని సాంకేతిక (ఐ.టి.) శాఖ కు పంపించండం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉత్తమమైన ఆవిష్కరణలను ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవం రోజున పరేడ్ గ్రౌండ్ లో ఒక స్టాల్ పెట్టి ఆవిష్కరణ ను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లా ఇ డిస్టిక్ మేనేజర్ నరేష్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సిపిఓ భూపాల్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, ఐ.టి. శాఖ నుండి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రానికి కోటి రూ. 10 లక్షల మంజూరు

తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండల కేంద్రంలో సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి కోటి పది లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. తిమ్మాజిపేట మండల కేంద్రానికి నిధులు మంజూరు చేయించిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కి మంగళవారం హైదరాబద్ లోనీ వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి బొక్కే అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ అబ్దుల్ రజాక్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల గౌడ్ ఉప సర్పంచ్ ఇబ్రహీం నాయకులు పి స్వామి లింగం వెంకటేష్ ప్రశాంత్ హుస్సయ్య కొత్త వెంకటేష్ కాళ్ళ నవీన్ బాలరాజు, గుణవర్ధన్ ,ఫెరోజ్ లక్ష్మణ్, శ్రీను, కాజా బాబా ఉన్నారు.

రైతుబంధు పథకానికి జూలై7వరకుగడువు పొడిగింపు

పెంట్ల వెల్లి : మండలం రైతు బంధు పెట్టుబడి సాయం కొరకు కొత్తగా భూమి రిజిస్ట్రేషన్ కోసం జూన్ 16 నాటికి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్న రైతులు జూలై 7 వ తేదీ లోపు 2023 -24 వానాకాలం సీజన్ కు సంబంధించి రైతు బంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు పెంట్లవెల్లి మండలంలో 4650 మంది రైతులకు 3.82 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు.

6న మండల సర్వసభ్య సమావేశం

పెద్దకొత్తపల్లి : గురువారం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలోని హాలులో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఎంపీడీవో కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పలు శాఖలకు సంబంధించిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ,అదేవిధంగా పూర్తి సమాచారంతో రావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరై మండల సర్వసభ్య సమావేశాన్నివిజయవంతం చేయాలని ఆయన కోరారు.

లక్ష్మమ్మకు ప్రగాఢ సంతాపం

వంగూరు : వంగూరు గ్రామ మాజీ సీపీఐ(ఎం) నాయకులు మాజీ సర్పంచ్ వేనే పల్లి నరసింహ రావు సతీమణి వంగూరు గ్రామం మాజి సర్పంచ్ వేనేపల్లి లక్ష్మమ్మ మంగళవారం మరణించారు. వారి మరణానికి తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ తరఫున రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరల పెత్తందారుల కాలంలో పేద ప్రజల వైపున వారి కుటుంబం నిలబడి పేదలకు ఎంతగానో సహాయం చేసిందని వారు తెలిపారు .

16నుంచి సంకల్ప రథయాత్ర

కందనూలు : తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వీరం అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరికీ సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ జులై 16వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల గుండా పాదయాత్ర చేయనున్నట్లు ప్రకటించారు. ఈ యాత్ర జోగులాంబ గద్వాల జిల్లా నుండి ప్రారంభమై జూలై 17వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాసులు అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ,సురేష్, ప్రదీప్, సుధాకర్ ,లక్ష్మణ్, తిరుపతిరెడ్డి ,లక్ష్మీనరసింహారెడ్డి ,మోహన్ సాగర్ ,భాస్కర్ రెడ్డి ,కిషోర్ కుమార్ రాజ వర్ధన్ రెడ్డి ,తిరుపతిరెడ్డి, లక్ష్మయ్య ,శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్సీ విద్యార్థుల ప్రవేశం కొరకు 2023-24 విద్యా సంవత్సరానికై ఎస్.పి. విద్యార్థులు తేది: 31-05-2023 నాటికి అయిదు సంవత్సరములు నిండి ఆరు సంవత్సరములలోపు వయస్సు గల ఆసక్తి వున్న ఎస్. సి. విద్యార్థులు బెస్ట్ అవెలెబుల్ స్కూల్స్ డే స్కాలర్స్ ఒకటవ తరగతి నందు ప్రవేశమునకై మరియు బెస్ట్ అవెలెబుల్ స్కూల్స్ రెసిడెన్సియల్ నందు ఒకటో తరగతి, ఐదవ తరగతుల ప్రవేశమునకై దరఖాస్తులను చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రింద చూపబడిన ధ్రువపత్రములతో నేటి నుండి ఈ నెల 15వ తేదీ వరకూ సాయంత్రము 5.00 గంటలలోగా కార్యాలయపు పనిదినములలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము నాగర్ కర్నూల్ నందు సమర్పించ వలన్నారు. జిల్లాలో ఒకటో తరగతిలో 88 ఐదో తరగతిలో 90 సీట్లు ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకొను విద్యార్థులు నాగర్ కర్నూల్ జిల్లా వాసులై ఉండవలెను.ఇతర వివరములకు మొబైల్ నెం.6303964467 లో సంప్రదించి సమాచారము పొందాలని, జిల్లాలో అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి రామ్ లాల్ ఓ ప్రకటనలో తెలిపారు.

వృద్ధులకు, వికలాంగులకు, కాంగ్రెస్ చేయూత





అచ్చంపేట : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ప్రతినెల 4000 పింఛన్ ఇస్తూ చేయుట అందించడం జరుగుతుందని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అంజి యాదవ్ తెలిపారు మంగళవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. వృద్ధులు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులు, , వికలాంగులు , కల్లు గీత కార్మికులు, ఫైలేరియా/డయాలిసిస్ పేషెంట్లకు లబ్ది చేకూరాలని ఉందని ఆయన తెలిపారు. అదేవిధంగా 500 కే సిలిండర్ సౌకర్యం, పేదల ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం, రైతులకు పెట్టుబడి సహాయానికి ఎకరాకు పదివేలు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించడం జరిగిందన్నారు. శాసనసభ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు అభిమానులు శ్రేయోభిలాషులు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

జానపద కళాకారులను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో జానపద కళాకారుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జానపద కళాకారుల పోరాట సమితి కొల్లాపూర్ తాలూకా కోఆర్డినేటర్. కాటేపాగ నరసింహ హాజరై. కొల్లాపూర్ తాలూకా కన్వీనర్ పోతుగంటి రామకృష్ణ. కోక్ కన్వీనర్ . ఎల్లపోగు చందు గార్లతో కలిసి కళాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ.1997 నుండి కళాకారులుగా గుర్తింపు పొంది. ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాల పైన. మూఢనమ్మకాల పైన. అంటరానితం పైన. వివిధ అంశాల పైన గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల చైతన్యం చేసిన మేము. మన బతుకులు మారడం లేదు . తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ గారి ఆధ్వర్యంలో . కళాకారులను ఎంతమంది ఉన్నారో వాళ్ళ స్థితిగతులు ఏందో తెలుసుకోవడం కోసం గ్రామ గ్రామాన కళాకారులను ఏకం చేయాలి.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేస్తూ తెలంగాణ జరుగుతున్న అన్యాయాన్ని ఆటపాటల ద్వారా ప్రజల చైతన్యం చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో. సింగర్ రచయిత. జ్యోతి. డప్పు మధు. పర్వతాలు. శంకర్ .విజయ్ .యాదగిరి. నరహరి. గడ్డం భాస్కర్ ఉన్నారు.

దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం





నవ తెలంగాణ- కందనూలు

నేటితరం విద్యార్థులు, యువకులు సమాజం కోసం పాటుపడిన మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగాలు చిరస్మరణీయమని వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో తెలంగాణ సాయుధ పోరట యోధుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడతూ... మహనీయులు ఎవరూ కూడా ఒక జాతి కో, కులానికో పరిమితం కాదని, సమాజం కోసం పాటు పడిన ప్రతి మహనీయుడు సమాజానికి చెందిన వారన్నారు. స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వారి త్యాగాలను నేటితరం విద్యార్థులు యువకులు స్మరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల వర్ధంతిలు, జయంతిల నిర్వహిస్తుందన్నారు. ఆయన అమరత్వం అందించిన చైతన్య స్ఫూర్తితో సబ్బండ వర్గాలు తమ వంతుగా ఉద్యమించాయని, తమ ఆకాంక్షలను చాటడంలో దొడ్డి



కొమరయ్య స్ఫూర్తి ఇమిడి వున్నదన్నారు. అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకోసం కంకణ బద్దులు కావాలన్నారు.డిఆర్డిఏ పిడి నర్సింగ్ రావు మాట్లాడుతూ....నాటి తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించి ఆనాటి దొరలకు వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పిడి డిఆర్డిఏ నర్సింగ్ రావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జీ, డిపిఆర్ఓ సీతారాం, డిపిఓ కృష్ణ, జిల్లా భూగర్భ జల అధికారిని రమాదేవి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, వివిధ శాఖల సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : .తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. మంగళవారం దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతిని గాంధీ పార్క్ లో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన సాయిధర రైతాంగ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. భూస్వాముల ఆగడాలతో అనేకమంది మహిళలపై అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కావాలని పోరాడిన మహనీయుడు కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అశోక్ ,హుస్సేన్ ,పరశురాములు ,వెంకటయ్య, రాధాకృష్ణపాల్గొన్నారు

కల్వకుర్తి టౌన్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతి ని పట్టణంలోసీఐటీయూ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఎంప్లాయిస్ వాయిస్ ఎడిటర్ వెంకటేశ్వర్లు తదితరులు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందినీ పర్మినెంట్ చేయాలి



నవ తెలంగాణ- వంగూరు

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ సిబ్బంది అధ్యక్షులు కాలూరి మౌలానా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం పంచాయతీ కార్యదర్శి శ్రీను కు వినతి పత్రాన్ని అందజేశారు . ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే9 సంవత్సరములైన గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించతములో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జనార్ధన్ బాలనారి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

బల్మూరు : గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బల్మూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు రాష్ట్రవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె పోస్టర్ ను గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శంకర్ నాయక్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ వర్కర్లు వెట్టిచాకిరి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి న్యాయం చేయాలని నెల ముందు ప్రభుత్వానికి విన్నవించిన సమస్య పరిష్కారం చేసే దిశగా లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు వెళుతున్నామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. . ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ



వర్కర్స్ యూనియన్ మండల నాయకులు కొండయ్య, శంకర్, పర్వతాలు, బొందయ్య వంశీ, ముస్తఫా, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

ఉప్పునుంతల : జూలై 6 నుండి గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మె జయప్రదం చేయండి నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో మంగళవారం గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ గారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యల పైన పర్మినెంట్ చేయాలని కనీస వేతనం నెలకు 25 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని సమ్మె పోస్టర్లు విడుదల చేశారు. ఎన్నో ఏండ్లుగా గ్రామపంచాయతీ సిబ్బంది గా తక్కువ జీతాలతో ఆర్థిక ఇబ్బందులతో భార్య పిల్లలను పోషించడం చాలా కష్టంగా మారింది అని ఈ సమస్యల పట్ల ప్రభుత్వానికి విన్నవించడానికి వివిధ మండలాలకు గ్రామపంచాయతీల సిబ్బందికి సమ్మెకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో %జక్మీఖ% సెక్రటరీ ఎస్ మల్లేష్, అచ్చంపేట జీపి యూనియన్ అధ్యక్షుడు ఏమయ్యా, ఉప్పునుంతల అధ్యక్షుడు సుల్తాను, లింగాల అధ్యక్షుడు గణేష్, బల్మూరు అధ్యక్షుడు నిరంజన్, శ్రీను, పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల వాల్ పోస్టర్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు వెలుగొండ రాములు బొల్లం మల్లేష్ జిల్లెల్ల రామకృష్ణ గౌండ్ల మైబూస్ సుల్తాన్ కోడిదల శంకర్ రుక్మద్దీన్ సాయిబాబా ఎల్లమ్మ సుల్తానమ్మ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : జులై 6 నుండి తలపెట్టబోవు గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మెను జయప్రదం చేయాలని నాగర్కర్నూల్ జిల్లా గ్రామపంచాయతీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మల మహేష్ పిలుపునిచ్చారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గం లో నిర్వహించిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ వర్కర్లు అనేక సమస్యలతో సతమవుతమవుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, వారికి కనీస వేతనం నెలకు 25వేల రూపాయలు ఇవ్వాలని, వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను ప్రభుత్వ ప్రభుత్వ దృష్టికి ఎన్నోసార్లు తీసుకొచ్చామని అయినా సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా గ్రామపంచాయతీ సిబ్బంది గా తక్కువ జీతాలతో, ఆర్థిక ఇబ్బందులతో భార్య పిల్లలను పోషించడం చాలా కష్టంగా మారింది అని ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన నేటి వరకు లేనందున రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళుతున్నామని అందుకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. జూన్ 6న తలపెట్టబోవు రాష్ట్రవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని జిల్లాలోని అన్ని మండలాల గ్రామపంచాయతీ సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ సమస్యల పట్ల ప్రభుత్వానికి విన్నవించడానికి వివిధ మండలాలకు గ్రామపంచాయతీల సిబ్బందికి సమ్మెకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్, అచ్చంపేట గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షుడు ఏమయ్యా, ఉప్పునుంతల అధ్యక్షుడు



సుల్తాను, లింగాల అధ్యక్షుడు గణేష్, బల్మూరు అధ్యక్షుడు నిరంజన్, శ్రీను, గ్రామ పంచాయతీల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : గ్రామాల్లో అనేక సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకుండా శ్రమదోపిడికి గురి చేస్తున్నదని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ విమర్శించారు. మంగళవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు సిఐటియు నుండి ఏఐటీయుసి లో చేరారు. ఈ సందర్భంగా జబ్బార్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ మాట్లాడుతూ గత 40 రోజుల నుండి కార్మికుల జీతాల పెంపును కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నోటీసు అందజేసి అధికారులని మంత్రులని ఎన్ని పర్యాయాలు అడిగిన సమస్యను పరిష్కరించడం లేదని దానికి వ్యతిరేకంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల ఆరవ తేదీ నుండి నిరవధిక సమ్మెను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం సిబ్బంది అందరికీ కనీస వేతనం అమలు చేయాలని వారు కోరారు. గ్రామపంచాయతీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిష్కారానికి రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శివశంకర్ సిపిఐ మండల కార్యదర్శి ఖాజా మొయినుద్దీన్ ,కార్మికులు కాకిరాజు రమేష్ ,గిద్దకృష్ణయ్య ,సురేందర్, ఆర్ చంద్రయ్య ,ప్రసాద్ ,మారుతి, కురుమయ్య, పార్వతమ్మ, సైదమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

కందనూలు : అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కె.రామకృష్ణ అన్నారు. బహుజన విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో జిల్లా నోడల్ అధికారికి మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు వారి చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు డిగ్రీలో జాయిన్ అవ్వడానికి అడిగితే ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు అడ్మిషన్ సమయంలో ఏలాంటి ఫీజు ఉండదని చెప్పి తర్వాత సర్టిఫికెట్లు అడిగితే వేలకు వేల రూపాయలు ఫీజులు కడితేనే మీ సర్టిఫికెట్లు మీకు ఇస్తామని కనీసం పేద విద్యార్థులని కూడా చూడకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం చాలా దౌర్భాగ్యం అని అన్నారు.అనంతరం జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ పూర్తిగా విచారిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చందు, ఆంజనేయులు, శివ కుమార్, ఎండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

సాయి చందు మరణం ప్రజలకు తీరనిలోటు

కందనూలు : సాయి చందు కళాకారుడు గాయకుడు వారి మరణం తెలంగాణ రాష్ట్రంలోని సభండవర్గాల ప్రజలకు తీరనిలోటని ప్రజా కుల సంఘాల నాయకులు మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సాయి చందు చిత్రపటం పెట్టి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజా కుల సంఘాల నాయకులు దుఃఖంతో ఆవేదనతో మాట్లాడుతూ సాయి చందు కి ప్రభుత్వం గిడ్డంగుల చైర్మన్ పదవి ఇచ్చిన అవమానాలు ఆవేదనలు బ్రతికున్నప్పుడు తప్పలేదని దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా అంబేద్కర్ విగ్రహం దగ్గర వారి ఆవేదనను వ్యక్తపరిచారు సాయి చందు అంత్యక్రియలు ప్రభుత్వం లాంఛనాల ప్రకారంగా చెయ్యకపోవడం చాలా బాధాకరమైన విషయమని వారన్నారు సాయి చందు కుటుంబాన్ని వారి భార్యా పిల్లలను వారి తండ్రి ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ప్రజా కుల సంఘాల నాయకులు కోరుతున్నారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఏం జగదీష్ ఆర్ పి ఐ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కవి గాయకులు జీలకర్ర బాలస్వామి బీసీ సంఘం నాయకులు ఈ రాములు మాల మానాడు నాయకులు సంతోష్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పోరు జిల్లా నాయకులు మహేష్ మహిళా సంఘం నాయకురాలు రాములమ్మ ఈశ్వరమ్మ సుగుణమ్మ బాలమ్మ నాగమ్మ మదిలేటి తోరయ్య బాలయ్య లింగమయ్య నరసయ్య అంబేద్కర్ సంఘం నాయకులు రవి వివిధ సంఘాల నాయకులు ఉన్నారు.

ఆలయ భూములను కాపాడుతాం : ఎమ్మెల్యే



కోస్గి : మున్సిపల్ కేంద్రంలోని వేణుగోపాలస్వామి దేవాలయం భూములను ఆక్రమించడానికి పూనుకుంటే ఎంతటి వారినైనా చట్ట ప్రకారం శిక్షించి తీరుతామని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం వేణుగోపాలస్వామి ఆలయంలో వివిధ సంఘాల ప్రతినిధులు, నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దేవాలయ భూములను అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని దేవాలయ భూములను కాపాడుతామని పేర్కొన్నారు.అతి త్వరలో ఆలయ కమిటీ ఏర్పాటు చేయాలని అలాగే దేవాదాయ శాఖ ద్వారా అభివృద్ధి పనులు చెప్పట్టి పూర్తి చేస్తామన్నారు. ఆలయ భూముల చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేస్తామని సీడబ్ల్యూసీ నిధుల ద్వారా ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, ఆలయ భూములు భూముల్లో అక్రమంగా వేస్తున్న షెడ్లను, డబ్బాలను తొలగిస్తామని అన్నారు. ఆలయ సమీపంలో హైమాస్తులు లైట్ల తో పాటు, మున్సిపల్ నిధులతో ద్వారా బోరు బావిని సైతం తొవ్విస్తామన్నారు. ప్రజాభిప్రాయం మేరకే కమిటీని ఏర్పాటు చేస్తామని అన్నారు. దూప దీప నైవేద్యం పథకం కింద ఆదాయం లేని ఆలయాలకు ప్రతినెలకు రూ.6000 చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని, ఇందులో రూ. 2000 వేలు ధూప దీప నైవేద్యాలకు, మిగిలిన రూ. 4000 వేలు అర్చకులకు చెందుతుందన్నారు.అనంతరం మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల్లో భాగంగా15వ వార్డు ,4 వ వార్డులో సీసీ రోడ్లు , సైడ్ డ్రైన్స్(20లక్షలు) పనులకై శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి, వాయిస్ ఛైర్మెన్ వేణుగోపాల్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్లు శ్రీనివాస్, బందప్ప, జనార్దన్, రాష్ట్రం బాలరాజ్, ఎల్లమ్మ ప్రతాపరెడ్డి, వెంకట్ నర్సింహులు, మేకల రాజేష్, తదితరులు ఉన్నారు.

చెక్కుల అందజేత

ధన్వాడ : పాత పల్లి గ్రామంలో మంగళవారం ముక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. పద్మమ్మ నాగమ్మ లకు కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వడంతో ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకి రోడ్ల సమస్యలపై వివరించారు. దీంతో తొందరలో రోడ్డు నిర్మాణం చేయిస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



గట్టు : మండలం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ కొండారెడ్డితో కలిసి ఎంపీపీ జే.విజయ్ కుమార్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం నాణ్యత విషయంలో ఎలాంటి లాభా పేక్ష లేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్నిఅందించాలనివంటఏజెన్సీ, హెచ్ఎంలకు సూచించారు.

విద్యార్థికి సన్మానం



గట్టు : మండలంలోని చాగదోణ గ్రామానికి చెందిన వాటర్ మెన్ నాగరాజు కుమారుడు కిరణ్‌కుమార్‌ను ఎంపీపీ జే. విజయ్‌కుమార్ మంగళవారం ఎంపీపీ క్యాంప్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డిక్షనరీని బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ వహార్ నవోదయ ఎంట్రన్స్‌లో కిరణ్ ప్రతిభ కనబరిచి వట్టెంలోని జవహర్ నవోదయ పాఠశాలలో అడ్మిషన్ సంపాధించడం హర్షణీయమన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిట్టదొడ్డి సర్పంచ్ సెద్రిక్ విద్యార్థి తండ్రి నాగరాజు, సుభాన్, పంచాయతీ కార్యదర్శి రవీందర్ గౌడ్, జయరాంగౌడ్ , గుడిసె నర్సింహులు, కుమ్మరి శేషన్న, గుండన్న, వీరేష్ ,వడ్డే వీరేష్ , దానప్ప, పాగుంటపాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

మరికల్ : ఆర్థిక అక్షరాస్యతపై జిల్లా స్థాయిలో ఆర్బీఐ నిర్వహించిన పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్మనూర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులను వినోద్, గాయత్రి,కన్మనూర్. జీడీపీహెచ్ఎస్‌చైర్మెన్ ఆవిటి నర్సిములు, శారద సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ లక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

గట్టు : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీ. శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంతో విలువైన పుస్తకాలు ప్రభుత్వం మనకు ఉచితంగా అందించడం గొప్ప విషయమని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పెంచే విధంగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కేడీఎస్ రాజు, రాజగోపాల్, శ్యాంసుందర్, రంగస్వామి, మహేష్, మధు,అంజి , విష్ణు, బోధినేతర సిబ్బంది గోపాల్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం

- ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్రవంతి

ఉండవల్లి : ప్రతి మంగళవారం మహిళా ఆరోగ్యంపై మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్రవంతి అన్నారు. మంగళవారంఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి. మండలంలోని చిన్న పోతుల పాడు పెద్ద పోతులపాడు చెన్నుపాడు గోగులపాడు గ్రామాల నుంచి వచ్చిన మహిళలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.18 సంవత్సరాల పైబడిన ప్రతి మహిళ ఈ కార్యక్రమంలో పాల్గొంచుకొని సౌభాగ్యంగా మెలగాలని కోరారు. మండలంలోని 46 మందికి పరీక్షలు నిర్వహించి అందులో 30 ఆరు మందికి రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యంపై మహిళలు ప్రత్యేకంగా అవగాహన కలిగి తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రజియా బేగం, సూపర్‌వైజర్లు సత్యనారాయణ , చంద్రన్న , స్టాఫ్ నర్సులు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎనిమిది మంది బాల కార్మికులకు విముక్తి



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లాలో మంగళవారం ఆపరేషన్ ముస్కాన్-9 బృందం దాడులు నిర్వహించి 8 మంది బాలకార్మికులకు విముక్తి కల్పించారు. అందులో ఒకరు బాలిక, ఏడుగురు బాలురు ఉన్నారు. వీరంతా నారాయణపేట, ధన్వాడ, మరికల్ మండలలో హెూటళ్లలో, కిరాణా షాప్, మెకానిక్, వెల్డింగ్ షాప్, గృహ నిర్మాణ, ఇటుక బట్టీలలో బాలకార్మికులుగా పని చేయుచున్నారు. ఆపరేషన్ ముస్కాన్-బృందం దాడులు నిర్వహించి పట్టుకొని సీడబ్ల్యూసీ ఆఫీస్‌లో అప్పగించారని తెలిపారు. తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు బాలకార్మికులను పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడం, కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. బాల్యం ఎంతో విలువైనది ఈ వయసులో పిల్లలని చదువుకోనివ్వాలని, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మెరుగైన విద్య అందిస్తున్నారని అన్నారు. ప్రజలు పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని వారిని బడిలో చేర్పించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు సూచించారు.

తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలి : కలెక్టర్

నారాయణపేట టౌన్ : ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష మండలాల తాహసీల్దార్లతో ఓటర్ జాబితా రూపకల్పన పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాపై ఎజెండాను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని, ఓటర్ జాబితా నుంచి తొలగించే వారి వివరాలను పునః పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఫారం - 7 ద్వారా నోటీసులు జారీ చేసి తొలగింపునకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం- 6 ద్వారా తమ ఓటు నమోదు చేసుకునే విధంగా మండలాలలో, గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఓటర్ల వివరాలు నమోదు చేసే సమయంలో చిరునామాలు స్పష్టంగా సేకరించాలని, బయట వ్యక్తులు బూత్ స్థాయి అధికారులుగా ఉండకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఓటర్ల తొలగింపులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా తాహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని దరఖాస్తు ఫారాలు తాహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని అన్నారు. 12వ తేదీ కల్లా ఈఆర్ఓ లాగిన్ కు నివేదిక పంపాలన్నారు. ఓటరు దరఖాస్తులు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి శనివారం రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని తాహసీల్దార్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్‌చందర్, తాహసీల్దార్లు,డీటీలు ,ఎన్నికల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్

జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులను మున్సిపల్ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ మయంక్ మిట్టల్ పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న యాదగిరి రోడ్డు ఎర్ర గుట్ట సమీపాన నిర్మిస్తున్న 700 స్క్వేర్ యార్డులో రెండుకోట్ల అంచనాతో నిర్మిస్తున్న ధోబి ఘాట్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధోబి ఘాట్ల పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఒక్క ఏకరంలో దామరగిద్ద రోడ్డులో ఉన్న స్మశాన వాటిక సుందరీకరణ పనులను పర్యవేక్షించారు. స్మశాన వాటికలో మొక్కలను నాటాలని సూచించారు. స్మశాన వాటిక లోపల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పూల మొక్కలను నాటాలన్నారు. అనంతరం హరిత హారానికి అవసరమైన మొక్కలను అందుబాటులో ఉన్నాయా.. లేవా.. అన్ని నర్సరీ తనిఖీ చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో మొక్కలను నాటాలన్నారు. ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు, పూల మొక్కలు అందించాలని, దేవాలయాలలో ఖాళీ స్థలాలలో కూడా పండ్ల పూల మొక్క లను పెంచాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ సునిత, ఏ ఈ మహేష్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.



దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి

జోగులాంబ గద్వాల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు నిజాం నిరంకుశ పాలనపై పోరాటం చేసిన దొడ్డి కొమరయ్య ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా పరిషత్ చైర్మన్ సరిత అన్నారు. మంగళవారం దొడ్డి కొమరయ్య 77 వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ ఐ డీ ఓ సీ కార్యాలయంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి నడిపించి తెలంగాణ కొరకు పాటుపడిన దొడ్డి కొమరయ్య ను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి జయంతి మరియు వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా చేయడం జరుగుతుందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనను ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని ప్రశంసించారు. ఆయన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్ళాలనిఅన్నారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటములో అమరుడైన దొడ్డి కొమరయ్య జయంతి ఏప్రిల్ 3, వర్ధంతి జులై 4 లను అధికారికంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2023 ఏప్రిల్ 2న ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, వెట్టి చాకిరీ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటంలో



ధైర్యంగా ఎదుర్కొని పోరాటం చేసి 1946 జూలై 4 న తొలి అమరుడైన దొడ్డి కొమురయ్యతెలాంగాణ విప్లవం లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్,ఎస్పి, బి సి సంక్షేమ అధికారి శ్వేత ప్రియదర్శిని ,ఏ ఓ యాదగిరి,సుపరింటేన్డేంట్లు వరలక్ష్మి, రాజు, బి సి వెల్ఫేర్ , కల్లెక్టరేట్ సిబంది , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి సంకల్ప రథయాత్ర

జోగులాంబ గద్వాల : పాత పెన్షన్ విధానం పునరుద్దరణే లక్ష్యంగా రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో జూలై 16 నుంచి 31వ తేదీ వరకు పాత పెన్షన్ సాధన కోసం రథయాత్ర నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా ,మండల బాధ్యులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రథ యాత్ర మొదటగా జూలై 16న జోగులాంబ గద్వాల్ జిల్లాలోని పుణ్యక్షేత్రమైన అలంపూర్ నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. సంకల్ప యాత్ర ఈ నెల 16 నుంచి 31 వరకు అభీ నహీతో.. కభీ నహీ అనే నినాదంతో కొనసాగుతుందని ప్రకటించారు. పాతపెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని జిల్లాలోని సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యా యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర సహాధ్యక్షులు విష్ణు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్ కుమార్,జిల్లా అధ్యక్షులు బుచ్చన్న,జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్



ప్రతాప్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సూర్య ప్రకాశ్ రెడ్డి,పాల్వాయి లక్ష్మీనారాయణ,ఎల్లస్వామి,శ్రీనివాసులు , జిల్లా టెక్నికల్ హెడ్ ఆంజనేయులు జిల్లా కార్యదర్శులు ఈశ్వరయ్య, కర్రెప్ప,కొండాపురం ప్రతాప్,పరుష రాముడు, మల్దకల్ మండల అధ్యక్షుడు రవి గౌడ్,అలంపూర్ మండల అధ్యక్షుడు సతీస్ రెడ్డి,ఇటిక్యాల మండల కార్యదర్శి చిన్న స్వాములు,దిగంధర్ రెడ్డి, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు

- పోటెత్తిన భక్తులు
- పాటేళ్లతో నైవేద్యం సమర్పణ



మరికల్ : మండలకేంద్రంలో కురువ సోదరుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని దత్త నగర్ కాలనీ, నుండి బయలుదేరి అశోక్ నగర్, గజ్జల అమ్మ గడ్డ, పాత కురువగేరి మీదుగా అంబలి కుండలతో బయలుదేరి అమ్మవారికి అంబలిని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలను అలంకరించి వేపతోరణాలతో ఆలయ ఆవరణలో అలంక రించారు.అదేవిధంగా సాయంత్రం పొటేళ్లను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మల్లికార్జున కురువ యువజన సంఘం ఆధ్వర్యంలో పోతురాజు, వేషధారణలతో ఆడుతూ పాడుతూ అమ్మ వారి దగ్గరకుచేరుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు.మరికల్ మండల ంలోని ఎలిగేండ్ల గ్రామంలో బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మాదాసి కురువ రాష్ట్ర కార్యదర్శి జి రాఘవేందర్, గ్రామ సర్పంచ్ కె గోవర్ధన్, జే మల్లయ్య, బొంబాయి హను మంతు, గౌడ్ పెద్ద లక్ష్మయ్య, పకీరప్ప వాళ్ల రా ములు, వార్డ్ మెంబర్ కె నాగరాజు, జోగు చంద్రప్ప, లంబాడి తిరుపతయ్య, లంబాడి రాములు, అశోక్ కుమార్, కప్పె శ్రీనివాసులు,మాదాసి కురువ రా చాల భీమ రాజు, కృష్ణ చైతన్య, పుచ్చేళ్ళ వెంకటేష్, లంబడి శ్రీనివాసులు, దండు ఎల్లప్ప, మండల కేంద్రంలోని అఖిల పక్ష నాయకులు, జెడ్పీ వైస్ చైర్మన్, ఎంపీ టీసీ లు, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతి నిధులు, ,మహిళలు , అమ్మవారికి నైవేద్య సమర్పించి ముక్కులు సమర్పించారు. శ్రీ మల్లికార్జున కురువ యువజన సంఘం సభ్యులు, రైతు సంఘాల నాయ కులు కులసంఘాలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ధన్వాడ : పాత పల్లి గ్రామంలో పాత ఇంటి నుంచి పోలేరమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ప్రతి ఇంటి నుంచి పెద్ద సంఖ్యలో బయలుదేరి భక్తి శ్రద్ధతో ప్రతి ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- మండల విద్యాధికారి శివప్రసాద్

ఉండవల్లి : ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులపై ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాధి కారి శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని పుల్లూరు ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో చదివించారు. విద్యార్థులు ధారా ళంగా చదివేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, మధ్యాహ్నం భోజనం నాణ్యతగా ఉండాలని , సకాలంలో హాజరు తదితర వాటిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాం˘శాలహెచ్ఎం. వెంకటకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



రసాబసగా మండల సమావేశం



ఊట్కూర్ : మండలం సర్వ సభ్య సమావేశం రసాబసగా మారింది. సమావేశంలో కొంత సమ యం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఊట్కూర్ గ్రామ ఎంపీటీసీ హనుమంతు మధ్యన ఎవరూ ఏం మాట్లాడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. మంగళవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సభా దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన అధికారులు తమ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందని సభకు వివరించారు. ఎమ్మెల్యే రావడంతో కొంతవరకు సమావేశంలో సమస్యలపై మరో పక్క అభివృద్ధిపై చర్చ జరిగింది. ఇలా జరుగుతుండగా ఊట్కూర్ ఎంపీటీసీ హనుమంతు మక్తల్ ఎమ్మెల్యే మధ్య మాటమాట పెరిగి ఎవరు ఏమంటున్నారో తెలియని పరిస్థితి సమావేశంలో ఏర్పడింది. దీంతో సమావేశంలో ఉన్నవారు ఇరువురిని శాంతింపజేశారు. సమావేశంలో మండల ప్రజాప్రతితులు అధికారులు గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశం బయట..

సమావేశం బయట ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకరి పై ఒకరు విమర్శలు చేసుకున్నారు. సమావేశంలోకి రాకుండా పోలీసులు అడ్డుకున్నారు.

ఎల్ఓసీ అందజేత



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ఎల్ఓసీ పత్రా లను లబ్ధిదారులకు అంద జేశారు. కోయిల్‌కొండ మండ లం ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎస్. లలిత భర్త వాస్యనాయక్‌కు నిమ్స్ హాస్పిటల్ లో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రెండులక్షల ఎల్ ఓసీని, దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన మాస్టర్ సాత్విక్ తండ్రి కిషోర్ కుమార్‌కు రూ.42 వేల సీఎం సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కును కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అందజేశారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

కోస్గి : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని టీపీసీసీ సభ్యులు వార్ల విజయకుమార్, మండల అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు బెజ్జు రాములు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు రమేష్, మున్సి పాలిటీటౌన్ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్, మండల యువజన అధ్యక్షులు గిరిప్ర సాద్ రెడ్డి, మున్సిపల్ యువజన అధ్యక్షులు టెంటు నరసింహ, నాగులపల్లి నరేందర్, కౌన్సిలర్లు గోవర్ధన్ రెడ్డి, భాను నాయక్, ఇద్రీస్, సలీం, ఫెరోజ్, విద్యాసాగర్, బాల్రాజ్, నాగులపల్లి శ్రీనివాస్, ఆసిఫ్,ఇంతియాజ్, రాము ఉన్నారు.

విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి

కోస్గి : మేత మేసేందుకు వెళ్తున్న క్రమంలో విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి చెందిన సంఘటన గుండుమల్ మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు.. గుండుమాల్ గ్రామానికి చెందిన ఉప్పరి శ్రీనివాస్, ఉప్పరి రుక్మ య్యలకు చెందిన గేదెలు మేత కోసం వెళ్లి కింది గేరి లో కృష్ణయ్య గౌడ్ పొలంలోకి వెళ్లాయి. మేత మేస్తున్న క్రమంలో బోరు మోటర్ తీగలు కింద పడడంతో గేదెలు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే చనిపో యాయని రైతులు తెలి పారు. రెండు గేదెల మృతి చెందడంతో దా దాపు లక్ష ఇరవై వేల నష్టం వాటిలిందని బో రున విలపించారు. ప్రభుత్వ పరంగా తమ ను ఆదుకోవాలని బాధి తులు కోరారు. గుండు మాల్ పశు వైద్య సిబ్బంది దేవేందర్ గేదెలకు పోస్టుమార్టం నిర్వహి ంచారు.